# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ శనివారం, 04 - అక్టోబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 66 పేజీలు 08 వెల : 6/-


## యాదాద్రి భువనగిరి జిల్లాలో

# యథేచ్ఛగా అక్రమ క్రషర్ల మైన్స్ దందా?

- ఖనిజ సంపదనను దోచుకుంటున్న క్రషర్స్ యజమానులు..
- ఊరూరా రాత్రి, పగలు క్రషర్స్ వాహన ధూళి, శబ్ద కాలుష్యం, పర్యావరణానికి, నీటి కాలుష్యం పల్లె జీవనానికి ముప్పు
- మైన్స్ అండ్ మినరల్స్ అధికారుల నిర్లక్ష్యం.. పిండిగా మారుతున్న రాళ్ల గుట్టలు?
- నిట్ట నిలువునా ఖనిజ సంపదనను దోచుకుంటున్న క్రషర్స్ యజమానులు
- మైన్స్ అండ్ మినరల్స్ అధికారుల అలసత్వం..
- రాష్ట్ర ప్రభుత్వానికి కోట్ల రూపాయల రాయల్టీ నష్టం

*"కలెక్టరేట్‌లో పాత్రికేయులకు బోనస్ కవర్‌ల పంపిణీ అనే శీర్షికన 'టైమ్స్ ఆఫ్ వార్త'లో గత మంగళవారం ప్రచురితమైన వార్తకు యాదాద్రి జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ చేపట్టడం గమనార్హం "*







టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి

**ఈ నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో రాళ్ల గుట్టలను సైతం పిండి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి రాయల్టీ రూపంలో కోట్లరూపాయల నష్టం కలిగిస్తున్న వైనంపై ప్రత్యేక కథనం..**

భాగ్య నగరానికి కూతపెట్టు దూరంలో ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లాలో అక్రమ మైనింగ్ అడ్డు అదుపు లేకుండా అధికారుల కనుసన్నలలో కొనసాగుతున్నాయని ఆరోపణలు కొకకొల్లాలు.. నామమాత్రపు అనుమతులు ఉన్న, అనుమతులు లేకున్నా మైనింగ్ చేసే క్రషర్ గనుల యజమానులు రాళ్లగుట్టలను పిండిగా మార్చేయడంతో గ్రామ శివార్లలో కలిగి ఉన్న గుట్టలు రెవెన్యూ రికార్డుల నుంచి కను మరుగైపోతున్నాయి. గ్రామాలలోనీ గుట్టలను త్రవ్వి ఖనిజాలను పిండి చేసే క్రషర్ ల మైనింగ్ యంత్రాల శబ్దాలతో వాటి నుండి వెదజల్లే దుమ్ము ధూళి గ్రామాలను కప్పేస్తుంది, పంట పొలాలు, పశువులు, పిల్లల ఆరోగ్యదెబ్బతింటుంది. రోడ్లన్నీ కంకర మయంగా మారుతు న్నాయి. ముఖ్యంగా అక్రమ మట్టి తవ్వకాలు, ఇసుక, రాళ్ల గ్రావెల్, తరలిపోకుండా గుర్తించేందుకు ఏడి మైన్స్, మినరల్ అధికారులతో పాటు, సంబంధిత సిబ్బంది రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సి న రాయల్టీ వసూలు చేసేందుకు ముమ్మరంగా తనిఖీలు చేపట్టాల్సిం టుంది. అంతేకాక జిల్లా స్థాయిలో క్రషర్ మైనింగ్ యజమానులు చూపుతున్న స్టాక్, తరలిస్తున్న మైనింగ్ లెక్కలను తనిఖీలు నిర్వహించేందుకు జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ లో గనుల శాఖ, రెవిన్యూ శాఖ, పోలీసుల శాఖ అధికారులతో కమిటీని జిల్లా కలెక్టర్ నియమించాల్సింటుంది. ప్రభుత్వం అనుమతించిన లెక్క కన్న క్రషర్స్ యజమానులు ఎన్ని రెట్లు ఎక్కువగా మైనింగ్ త్రవ్వకాలు జరుగు తున్నాయన్న అధికారులు గుర్తిం చాల్సింది. మైనింగ్ అధికారుల చేతివాటం ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వా నికి రావాల్సిన కోట్ల రూపాయల రాయల్టీ, లైసెన్స్ ఫీజు క్రషర్ యజమానుల ఖాతాల్లో పోతుంన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.? ఈ విషయాలపై ప్రభుత్వం నియమించిన కమిటీ పర్యవేక్షించాల్సి ఉన్నది. ఇదిలా ఉండగా మైనింగ్ లైసెన్స్ కలిగి ఉన్న వారు మాత్రమే, అసిస్టెంట్ డైరెక్టర్ మైన్స్, మినరల్స్ అధికారులు అనుమతులను జారీ చేసిన స్టాక్ యార్డులను కలిగి ఉండాల్సి ఉంటుంది. త్రవ్విన మైన్స్ (కంకర) గుట్టలుగా స్టాక్ పెట్టే ముందు అధికారుల నుండి స్టాక్ పర్మిట్, డిస్చార్జ్ పర్మిట్ తీసు కోవాల్సింటుంది. మైనింగ్ శాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి క్రషర్ యజమానుల నుంచి రావాల్సిన రాయల్టీ కోసం నిత్యం తనిఖీలను నిర్వహించాల్సింటుంది.

మిగతా 7లో..

# రేవంత్ పాలనలో ఆర్థిక విధ్వంసం



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అరాచకత్వం, అ వినీతి, అనుభవలేమి కలగలిసిన రేవంత్ పాలన లో తెలంగాణ ఆర్థిక విధ్వంసానికి గురవుతోంద ని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వే దికగా విమర్శించారు. సెప్టెంబర్ 2025 నెలలో వస్తు, సేవల పన్ను (జిఎస్‌టి) వసూళ్ల వృద్ధి రేటు లో తెలంగాణ దేశంలోనే అట్టడుగున ఉండటం దారుణమని అన్నారు. తెలంగాణ ఆర్థిక విధ్వంసానికి సంబంధించిన మరో స్పష్టమైన సూచిక ఇదేనని పేర్కొన్నారు. సరిగ్గా రెండేళ్ల క్రితం, కెసిఆర్ సమర్థ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్‌వన్ స్థానంలో నిలిచిందని గుర్తు చే శారు. జిఎస్‌టి వృద్ధిలో ఈ పతనం, రేవంత్ రెడ్డి పరిపాలనలో రాష్ట్ర ఆర్థికవ్యవస్థ ఎంత విధ్వంసం పాలయ్యిందో చెప్పే ఒక నిదర్శనమని ధ్వజమెత్తారు. గత బిఆర్ఎస్ హయాంలో వ్యవసాయం నుండి ఐటి వరకూ అన్ని రంగాలకు రాష్ట్ర ప్ర భుత్వం గట్టి దన్ను ఇవ్వడంతో ఆర్థికవ్యవస్థ పరుగులు తీసి, రికార్డులు తిరగరాసిందని తెలిపారు. కానీ, నేడు కాంగ్రెస్ పాలనలో, పండుగ వచ్చినా, పబ్బం వచ్చినా కూడా అన్ని రంగాలూ నేలచూపులే చూస్తున్నాయని కెటిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం నుండి రియల్ ఎస్టేట్ వరకూ అన్ని రంగాల్లోనూ దైన్యమే తాండవిస్తోందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ సంపూర్ణ విధ్వంసానికి గురైందని తీవ్ర స్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధ్వంసాన్ని వెంటనే ఆపడానికి చర్యలు తీసుకోవాలని కెటిఆర్ డిమాండ్ చేశారు.

# పదేళ్ల దాకా పోటీ చేయను

## పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంఎల్ఏ జగ్గారెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తాను పదేళ్ల వరకు సంగారెడ్డి నియోజకవర్గంలో పోటీ చేయబోనని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంఎల్ఏ జగ్గారెడ్డి సంచలన ప్రకటన చేశారు. సంగారెడ్డిలోని గంజ్ తాను పదేళ్ల వరకు సంగారెడ్డి నియోజకవర్గంలో పోటీ చేయబోనని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంఎల్ఏ జగ్గారెడ్డి సంచలన ప్రకటన చేశారు. సంగారెడ్డిలోని గంజ్ మైదాన్‌లో దసరా వేడుకలను ఆయన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయ ప్రకటన చేయడం చర్చనీయాంశంగా మారింది. రాబోయే ఎన్నికల్లో తన భార్య నిర్మల పోటీ చేస్తుందని, పదేళ్ల తర్వాత మళ్లీ తాను పోటీ చేస్తానని ప్రకటించారు. తన భార్యకు పూర్తి బాధ్యతలు అప్పగిస్తున్నట్టు తెలిపారు. 'ఇంకా అసెంబ్లీ ఎన్నికలకు మూడేళ్ల సమయం ఉన్నది. తొందరేం లేదు..నిర్మల హార్డ్‌వర్కర్..రాత్రి 12 గంటలకు ఫోన్లు వచ్చినా సమాధానం ఇస్తుంది..మొన్న నైట్ నేను చూశాను' అని పేర్కొన్నారు. అందుకని 'ఆమెను అసెంబ్లీ క్యాండెట్‌గా ప్రకటిస్తున్నాను. నేను బ్యాక్ గ్రౌండ్‌లో ఉంటా. పనులు చేయిస్తాను. ఇప్పుడు నా వయస్సు 59. నన్ను మూడుసార్లు ఎంఎల్ఏగా గెలిపించారు. శక్తికొలది పనులు చేయించాను. ఐఐటి తెచ్చాను. ఐఐటి తెచ్చాను. అన్నీ చెబితే టైం సరిపోదు' అని అన్నారు. 'నాడు వైఎస్ మొదలు కిరణ్‌కుమార్ రెడ్డి వరకు సిఎం ఎవరున్నా..పనులు చేయించాను. ఇప్పుడు సిఎం రేవంత్‌రెడ్డి ద్వారా సంగారెడ్డిని అభివృద్ధి చేస్తాను. కష్టకాలంలో పార్టీ కోసం సేవ చేసిన చేర్యాల ఆంజనేయులుకు కూడా ఒక అవకాశం ఇవ్వాలి. దసరా వేడుకల వేదిక మీది నుంచే అన్ని అంశాలపై మీకు స్పష్టంగా చెబుతున్నాను' అని వివరించారు. 'మీకు ఏం పనులు కావాలన్నా కూన సంతోష్ ఉన్నాడు. ఇతనే మనకు మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థి' అని ప్రకటించారు. కిరణ్ గౌడ్‌ను కూడా సభకు పరిచయం చేశారు. 'యువకులు ఎక్కువ స్పీడ్‌తో బండ్లు నడపొద్దు. ప్రమాదాలు చేయవద్దు, తల్లిదండ్రులకు శోకం కలిగించవద్దు. గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు పడొద్దు' అని హితవు పలికారు. తన కొడుకుకు కూడా రోజూ ఇదే విషయం చెబుతానని అన్నారు. ఈ సందర్భంగా రావణ దహనం నేత్రపర్వంగా నిర్వహించారు. పటాకుల మోతతో ఆ ప్రాంగణం మార్మోగింది. అనంతరం సినీ గాయకులు పాటలు పాడారు. 'నేను అందుబాటులో ఉండను. పిసిసి మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి కుసుమ్ కుమార్, పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంతకిషన్, పార్టీ నియోజక ఇన్‌ఛార్జి చేర్యాల ఆంజనేయులు, యువ నాయకులు కూన సంతోష్, కిరణ్, బొంగుల రవి, జ్యోతిర్వాస్తు పీఠం ఫౌండర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
04-10-2025
2

## సీఎంపిఎఫ్, బ్యాంక్ అధికారులపై చర్యలు తీసుకోవాలి



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
సింగరేణి బొగ్గు పెన్షన్ దారుల సుమారు 80 వేల కుటుంబాలకు దసరా పండుగ సందర్భంగా పెన్షన్ సొమ్ము జమ చేయకుండా వ్యవహరించిన సీఎంపిఎఫ్, వివిధ బ్యాంక్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కేంద్రం శాఖ మంత్రి జి కిషన్ రెడ్డికి బహిరంగ లేఖను విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో ముఖ్యంగా కోల్ బెల్ట్ ఏరియాల్లో ప్రతిష్టాత్మకంగా ఘనంగా జరుపుకునే సద్దుల బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా సెలవులు లేని రోజులైనా 30 సెప్టెంబర్ 30, అక్టోబర్ 1న బొగ్గు విశ్రాంతి పెన్షన్ దారులకు సుమారు 80 వేల మందికి వివిధ బ్యాంక్ ఖాతాలో సీఎంపిఎఫ్ అధికారులు, ప్రతినిధుల ఇచ్చే పెన్షన్ జమ చేయకపోవడం వలన సింగరేణి విశ్రాంత కార్మికులు పండుగను సంబరంగా జరుపుకోలేకపోయారని, పెన్షన్ దారుల పస్తులు ఉంచే విధంగా సీఎంపిఎఫ్, బ్యాంక్ అధికారులు వ్యవహరించారని ఆరోపించారు. దీనిపై సీఎంపీఎఫ్ వివిధ బ్యాంకుల అధికారులపై న్యాయ విచారణ జరిపి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఈవిధంగా నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ప్రతి నెల 1న పెన్షన్ దారుల ఖాతాలో పెన్షన్ సొమ్ము జమ అయ్యేలా చర్యలు తీసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, సిహెచ్ రామస్వామి, ఏ రాజేశం, లక్ష్మణ్, చంద్రయ్య, రెడ్డన్న, యాదవ్, లక్ష్మీనారాయణ, గ్యాని లు పాల్గొన్నారు.

# తాగిన మైకంలో యువకులపై దాడి

### కేసు నమోదు చేసిన పోలీసులు

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



పట్టణంలోని పాలచెట్టు ఏరియాలో గురువారం ఇద్దరు యువకులపై కొంతమంది యువకులు విచక్షణారహితంగా దాడి చేసినట్లు పట్టణ సిఐ కే శశిధర్ రెడ్డి, ఎస్ఐ ఎస్ రాజశేఖర్ లు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని సిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, పాలచెట్టు ఏరియాలో ఉన్న పచ్చిక రవితేజ, బండ రాకేష్ అను యువకులపై పట్టణంలోని విద్యానగర్ కు చెందిన కొందరు యువకులు ఆటోల వచ్చి, ఆటో యూటర్న్ తీసుకునే సందర్భంలో అదే సమయంలో బైక్ మీద ఆ రోడ్ వెంబడి ఇద్దరు యువకులు ఆటో కు అడ్డు రాగా చిన్నపాటి విషయానికి ఘర్షణ దిగారు. తాగిన మైకంలో ఉన్న యువ కులందరూ కలిసి, బాధితులపై చేతులు, కర్రలు, రాళ్లతో విచక్షణ రహితంగా దాడి చేశారు. ఈ దాడిలో పచ్చిక రవితేజ కు తలకు గాయాలయ్యాయి. ఈ మేరకు బాధితుడు పచ్చిక రవితేజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆటోలో వచ్చి దాడి చేసిన యువకులపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదైన వారిలో విద్యానగర్ కు చెందిన జిల్లపల్లి ఆకాష్ అలియాస్ బన్నీ, కోట మహేష్, రెండ్ల శ్రీకాంత్, దానబోయిన నవీన్ కుమార్, పులి సతీష్, జిల్లపల్లి ఆకాష్ స్నేహితుడు కలరు. ఈ కేసులో ప్రధాన నిందితుడు జిల్లపల్లి ఆకాష్, అతని స్నేహితుడు పరార్ లో ఉండగా, మిగిలిన వారిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఈ గొడవలో గాయపడిన ఇద్దరు యువకుల్లో ఒక్కడైన బండ రాకేష్, అతని మరొక స్నేహితుడు బొంతల మురళి తో కలిసి కోట మహేష్ ను చేతులతో, కర్రతో గాయ పరచగా, దీనిపై సైతం కేసు నమోదు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. చట్టాన్ని చేతులు తీసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, నేర ప్రవృత్తిని విడనాడకుండా కొనసాగించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించి, అవసరమైతే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పీడీ యాక్ట్ సైతం నమోదు చేయడానికి వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ హెడ్ కానిస్టేబుల్ గోపాల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

### బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి అడ్డంకులు లేకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాక సమావేశానికి ఆయన జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ప్రబ్బారి ఎడ్ల అశోక్ రెడ్డితో కలిసి హాజరయ్యారు. ఉ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం బిసి లకు తీసుకువచ్చిన 42 శాతం రిజర్వేషన్లను బిజెపి పార్టీ స్వాగతిస్తుందని, కానీ కాంగ్రెస్ పార్టీ దగ్గర వ్యక్తులు కోర్టులో కేసులు వేసి, ఎన్నికలు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 42శాతం రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించేలాగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి, ఇప్పుడు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారులు ఉన్నప్పుడు స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసి, గ్రామాలను అభివృద్ధి చేయకుండా వదిలేశారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు బిఆర్ఎస్ పార్టీకి లేదని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి వేల కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని, అన్ని స్థానాల్లో బిజెపి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు బిజెపి పార్టీకి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు ప్రకటించిన విధంగానే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొయ్యల ఏమాజీ, గాజుల ముఖేశ్ గౌడ్, ముత్తె సత్తయ్య, కమలాకర్ రావు, పట్టి వెంకటకృష్ణ, జోగుల శ్రీదేవి, అక్కల రమేష్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, ఎనగందుల కృష్ణమూర్తి, పులగం తిరుపతి, మంత్రి రామయ్య, బెడద సురేష్, నాగేశ్వర్ రావు, శైలేందర్ సింగ్ లు పాల్గొన్నారు.

## టీఎన్జీవో ఆధ్వర్యంలో ఘనంగా దసరా ఉత్సవాలు



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
జిల్లాలోని నస్పూర్ కలెక్టరేట్ రోడ్ లోగల టిఎన్జీవోఎస్ హౌసింగ్ సొసైటీ కాలనీలో గురువారం దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గడియారం శ్రీహరి, కార్య నిర్వాహక అధ్యక్షుడు గుండేటి యోగేశ్వర్, రాష్ట్ర కార్యదర్శి పొన్న మల్లయ్య, నాయకులు కస్తూరి నాగేశ్వర్, నాగుల గోపాల్, శ్రావణి, సునీల్ దంపతులు జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం పరస్పరం జమ్మి ఆకును పంచుకుంటూ, ఆనందోత్సాహాల నడుమ దసరా శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ, అలాయి బలాయి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఇటీవల ఎంబిబిఎస్ లో బంగారు పతకాలు సాధించిన గడియారం శ్రీహరి కుమార్తె గడియారం అక్షయ ను కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నాయకులు తిరుపతి రెడ్డి, రాజమౌళి, ఊషన్న, కృష్ణ గోపాల్, సునీత, అరుణ, స్వప్న, ఆండాలమ్మ, పుష్ప, పూజారి సాయి మృదుల్, మహిళలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## కాసీపేట 1 గనిలో నూతన పనులు ప్రారంభం



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
ఏరియాలోని కాసీపేట 1 ఇంక్లైన్ లో నూతన పని ప్రదేశాలకు అనుమతులు లభించడంతో ఆ పనులను శుక్రవారం ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ ప్రారంభించారు. గని లోని 3ఎస్ - 13, 4 ఎస్ - 13 రెండు డిస్ట్రిక్ట్ లకు అనుమతులు లభించగా, వాటికి సంబంధించిన పనుల ప్రారంభోత్సవానికి ఏరియా జిఎం ముఖ్యఅతిథిగా హాజరై, పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన గనిలో పని ఉత్పత్తి తీసుకోవడానికి తీసుకోవాల్సిన చర్యలపై పని ప్రదేశాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలు తీసుకురావడానికి అందరూ కృషి చేయాలని సూచించారు. సంస్థ ఉత్పత్తి ఉత్పాదకతలను, రక్షణతో కూడిన ఉత్పత్తిని వెలికి తీసి, సింగరేణికి మంచి పేరు తీసుకురావడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. కాసీపేట గని ఎన్నో రికార్డ్ల సృష్టించిందని, మరలా గనికి పూర్వ వైభవం తీసుకురావడానికి ఉద్యోగులు పని చేయాలన్నారు. ఆలోచించి, ఓపికతో అనుభవం కలిగిన వారి సలహాలతో పని చేయాలని సూచించారు. క్రమశిక్షణకు కాసీపేట గనుల ఉద్యోగులు ప్రతీకగా నిలిచారని గుర్తు చేశారు. సరైన పనిముట్లు ఉపయోగించి, నైపుణ్యంతో పనిచేయాలని సూచించారు. గనులలో ఉద్యోగుల గైర్హాజరు శాతం అధికంగా ఉందని, ఉద్యోగులు సక్రమంగా విధులు నిర్వహించి, కుటుంబానికి అండగా నిలవాలని, విధులకు రాకపోవడం వల్ల ఆర్థికంగా వెనుక బడి పోతామని, అదేవిధంగా దాని ప్రభావం సంస్థ ఉత్పత్తి పై సైతం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ఏజెంట్ డి రాంబాబు, గని మేనేజర్ డి సతీష్, గని రక్షణాధికారి నిఖిల్ అయ్యర్, డిప్యూటీ మేనేజర్ వెంకటేష్, సర్వేయర్ ప్రభాకర్, ఇంజనీర్ రామకృష్ణ లు కలరు.

## మంచిపై చెడు సాధించిన విజయానికి ప్రతీక దసరా


### చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి

### ఘనంగా విజయదశమి వేడుకలు



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-.**
మండలం, పట్టణంలో గురువారం విజయదశమి పండుగ వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించు కున్నారు. ఉదయం నుండే భక్తులు ఆలయాల వద్ద వాహన పూజ చేసుకునేందుకు, పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. సాయంత్రం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన రాంలీల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సప్త వ్యసన రాక్షసుడి దిష్టిబొమ్మ దహన కార్యక్రమాన్ని వీక్షించేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, రంగుల వెదజల్లే బాణసంచా కాంతులు, సప్త వ్యసన దిష్టిబొమ్మ దగ్ధం తదితర కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, ఆయన సతీమణి సరోజ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై, కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా వారు స్థానిక వెంకటేశ్వర దేవాలయం తోపాటు ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముందుగా ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతికగా దసరా పండుగను నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని భగవంతుని వేడుకున్నారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## 8 లోపు పీజీ కళాశాలలో రిపోర్ట్ చేయాలి




**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
జిల్లాలోని బెల్లంపల్లి ప్రభుత్వ పీజీ కళాశాలలో ఎంఏ పొలిటికల్ సైన్స్, ఎంఏ ఇంగ్లీష్, ఎంకామ్ పీజీ కోర్సులలో సిపి గెట్ తో మొదటి విడతలో సీటు పొందిన అభ్యర్థులు అక్టోబర్ 8 లోపు కళాశాలలో స్వయంగా రిపోర్ట్ చేయాలని కళాశాల ప్రిన్సిపాల్, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. సీటు పొందిన అభ్యర్థులు ఒరిజినల్ టిసి, ఇతర విద్యార్హత సర్టిఫికెట్ల జిరాక్స్, సెల్ఫ్ రిపోర్టింగ్ ఫీజు ఆన్లైన్లో చెల్లించి, అక్నాలెడ్జ్మెంట్ కళాశాలలో అందజేయాలని సూచించారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్లు 9959269975, 9440937675 లలో కళాశాలలో సంబంధిత పీజీ విభాగంలో సంప్రదించాలన్నారు.

## ఆయుధ పూజ నిర్వహించిన పోలీస్ యంత్రాంగం

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



విజయదశమి(దసరా) పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణ పోలీస్ స్టేషన్ లో గురువారం మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ లు అదనపు ఎస్ఐ ఎన్ శ్రీనివాస్, ఇతర పోలీస్ సిబ్బందితో కలిసి అత్యంత భక్తిశ్రద్ధలతో స్టేషన్లోని ఆయుధాలకు, వాహనాలకు ఆయుధ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ లు మాట్లాడుతూ, ముందుగా పట్టణ ప్రజలకు అందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి/ మందమర్రి రూరల్:-**
మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో, మండల తహశీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు, పట్టణ మున్సిపల్ కార్యాలయం, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో గురువారం జాతిపిత మహాత్మా గాంధీ 156వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మండల ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్ గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అదే విధంగా పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు గాంధీజీ చిత్రపటానికి పూల మాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని పాత బస్టాండ్ లో గల గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## వైభవంగా అమ్మవారి శోభయాత్ర



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
గత పది రోజులుగా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వివిధ మంటపాలలో పూజలు అందుకున్న అమ్మవారి విగ్రహాలను సమీప నది తీరాన నిమజ్జనానికి తరలిస్తున్న సందర్భంగా పట్టణంలోని పలు మండప నిర్వా హకులు శుక్రవారం అంగరంగ వైభవంగా అమ్మవారి శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా నిమజ్జనానికి వెళ్లే వాహనాలను అలంకరించి, అమ్మవారి విగ్రహాలను భక్తులు, మహిళలు, ప్రజలు అమ్మవారు భజన, నామ సంకీర్తనలతో, మేళా తాళాలతో, నృత్య కేళీలతో నయనానందకరంగా శోభయాత్రను నిర్వహిస్తూ, సమీప నది తీరాలకు తరలించారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
04-10-2025



# "ఆర్యవైశ్య మహిళ మండలి ఆధ్వర్యంలో కన్నెపూజ"

**అభినందించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ పట్టణ శ్రీ ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని కన్నె పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా మండలి అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు పైతర సీతల్, డాక్టర్ కొక్కొండ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో కిషన్ గంజ్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో తొమ్మిది రోజులపాటు అమ్మవారి అవతారాలకు సంబంధించిన వేష ధారణలతో చిన్నారులను అలంకరించి ముస్తాబు చేశారు. అదే విధంగా పోతరాజు వేషధారణలతో ఈ కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆర్యవైశ్య మహిళా మండలి బృందాన్ని ప్రత్యేకంగా అభినందిస్తూ దేవీ నవరాత్రి ఉత్సవాలను ఒక ప్రత్యేక సంస్కృతిలో ఇలాంటి



ప్రదర్శన చేపట్టడం అభినందనీయం అన్నారు. దీంతో రాబోవు తరాలకు ఒక మార్గదర్శకం అవుతుందని ఆయన అన్నారు. దీనికోసం కృషి చేసిన సభ్యులందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ సంఘం మాజీ అధ్యక్షుడు కొండ వీరశేఖర్ గుప్తా, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ధన్పాల్ శ్రీనివాస్, వివిధ సంఘాల బాధ్యులు, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు పైతర శీతల్, ప్రధాన కార్యదర్శి కొక్కొండ భాగ్యలక్ష్మి, కోశాధికారి కొండ పవిత్ర, ఉపాధ్యక్షులు ఇంగు జోత్స్న, తోడుపునూరి ఉమారాణి, మొలుగు



దివ్య, సంయుక్త కార్యదర్శిలు మద్దెల శైలజ, బ్రాహ్మణపల్లి శ్రావణి, కోలావర్ విల్వ, కల్చరల్ కన్వీనర్ చెన్న వసంత, సలహాదారులు మామిడి మాధురి, బొంపల్లి సుష్మ, దోమకొండ కీర్తి శ్రీ, కార్యవర్గ సభ్యులు దేనికింది దివ్యశ్రీ, బోనగిరి శిరీష, గన్నారపు సవిత, తోడుకునూరి జ్యోతి, రేణికింది పద్మావతి, కో ఆప్షన్ కొండ వర్ష, దేవతా యమున, బొర్లెపు రజిత తదితరులు పాల్గొన్నారు.

## నరసింహస్వామి ఆలయంలో చోరీ...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని జానకంపేట్ గ్రామ శివారులో గల శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఆలయ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... దొంగలు ఆలయం యొక్క ప్రధాన ద్వారం పైన ఉన్న గోడ సాయంతో లోపలికి ప్రవేశించి, ఈ దొంగతనానికి పాల్పడ్డారు. ఆలయంలోని హుండీ తాళాలను పగలగొట్టి అందులో ఉన్న నగదును ఎత్తుకెళ్లారు. ఈ చోరీలో దాదాపు వెయ్యి రూపాయల లోపు నగదు ఉండి ఉండ వచ్చునని ఆలయ జూనియర్ అసిస్టెంట్ రఘు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ఆలయంలో గతంలో కూడా ఇదే మాదిరిగా పలుమార్లు దొంగతనాలు జరిగాయి. ఈసారి కూడా పాత నేరస్తులే, చిన్న దొంగలే ఈ చర్యకు పాల్పడి ఉంటారని ఆలయ అధికారులు భావిస్తున్నారు. ఆలయ ఈవో వేణు చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## పొన్నారంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి రూరల్:-

మండలంలోని పొన్నారం గ్రామపంచాయతీలో గురువారం మాల సంఘం ఆద్వర్యంలో మహిళలు సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం దసరా ఉత్సవాల్లో భాగంగా గ్రామ మాల సంఘం మహిళలు తీరక పూలతో బతుకమ్మలను పేర్చి, గ్రామ ముఖ్య కూడళ్లలో ప్రతిష్టించి, బతుకమ్మల చుట్టూ తిరుగుతూ, ఆటలాడుతూ, పాటలు పాడుతూ, ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం గ్రామంలో దసరా పండుగ పర్వదినాన సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించుకోవడం ఆనవాయితిగా వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాల సంఘం పెద్దలు, కులస్తులు పాల్గొన్నారు.

## ఎడపల్లి మండలంలో దసరా సంబురాలు...



**భక్తి శ్రద్ధలతో ఘనంగా వేడుకలు...**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాలలో దసరా వేడుకలను ప్రజలు భక్తి శ్రద్ధలతో,అత్యంత వైభవంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలమంతా పండుగ శోభతో కళకళలాడింది. గురువారం ఉదయం నుండే గ్రామాల్లోని ప్రజలు దసరా పండుగను పురస్కరించుకుని ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండుగలో భాగంగా తమ వాహనాలను, ఆయుధాలను శుభ్రపరిచి వాటికి పూజలు నిర్వహించారు సాయంత్రం వేళ గ్రామాలలో పండుగ వాతావరణం మరింత పెరిగింది. ప్రజలు పెద్ద సంఖ్యలో గ్రామాలలోని ఆలయాలకు తరలివెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిన్నా పెద్దా తేడా లేకుండా



అందరూ జమ్మి పంచుకున్నారు. అనంతరం ఒకరికొకరు ఆప్యాయతలతో అలాయ్ బలాయ్ తీసుకొని,దసరా పండగ శుభాకాంక్షలు తెలుపు కున్నారు. ముఖ్యంగా ఏఆర్పీక్యాంప్, జైతాపూర్, ఎడపల్లి గ్రామాలలో నిర్వహించిన దసరా ఉత్సవాలు ప్రత్యేక శోభను సంతరించుకున్నాయి. ఈ గ్రామాల్లోని ప్రజలు,యువకులు సంప్రదాయబద్ధంగా పండుగను నిర్వహించారు. ఈ ఉత్సవాలలో అత్యంత ఆకర్షణీయమైన కార్యక్రమం రావణ దహనం. గ్రామ శివారులలో రావణుని భారీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి, అట్టహాసంగా రావణ దహన కార్యక్రమం నిర్వహించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి ప్రజలు భారీగా తరలివచ్చారు. ఈ దసరా వేడుకల్లో మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు,పెద్దలు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## గాంధీ చూపిన అహింస మార్గం స్ఫూర్తిదాయకం

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం గాంధీ జయంతిని పురస్కరించుకుని జిల్లాలోని నస్పూర్ లో గల సమీ కృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం లోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకలలో ఆయన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరై, గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో అహింస, శాంతి మార్గాలతో ఉద్యమించి, స్వాతంత్రాన్ని సాధించారని తెలిపారు. మహాత్మ ఆచరించి చూపిన అహింస, శాంతి, సత్యం మార్గాలు అందరికీ ఆచరణీయమన్నారు. మహాత్మా గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని, సమాజ సేవ చేసేందుకు ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బండారుతో ప్రారంభమైన పోచారం ఊర పండగ...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామంలో అత్యంత ఘనంగా నిర్వహించే ఊర పండగ సంబరాలు శుక్రవారం రోజున వైభవంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరగనున్న ఈ పండగలో భాగంగా మొదటి రోజున సంప్రదాయబద్ధంగా బండారు కార్యక్రమం నిర్వహించారు. గ్రామప్రజలు తమ భక్తిని చాటుకుంటూ, పండుగ వాతావరణాన్ని తీసుకువస్తూ, ఒక దున్నపోతును ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం, పూజా కార్యక్రమాలు నిర్వహించి, దున్నపోతుకు బండారు పోసి, భక్తులు మొక్కులు చెల్లించుకుంటూ ముడుపులు కట్టారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు,యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామ దేవత ఆశీస్సులు, పంటలు బాగా పండాలని, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ప్రతి ఏటా ఈ ఊర పండగను జరుపుకుంటారని,ఊర పండగ ప్రధాన వేడుకలు ఆదివారం నాడు జరగనున్నాయని గ్రామపెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రకాల కార్యక్రమాలు, దేవతలకు ప్రత్యేక పూజలు ఉంటాయని గ్రామ పెద్దలు తెలిపారు. ఊర పండగ సందర్భంగా పోచారం గ్రామం పండుగ శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ భజనోల్ల గంగారాం, కోశాధికారి ఓడ్డేటి లక్ష్మీనారాయణ,మాజీ సర్పంచ్ కోల ఇంద్రకరణ్, నిరడి రవికుమార్, ముత్తన్న వీడిసి మెంబర్ లు గోవిందరెడ్డి, జక్కుశంకర్, జంగం రాజయ్య, కట్ట సుధాకర్, బెజ్జంకి రామచందర్, గుంత గోపి, అల్వాల శ్రీను,సాకలి పోశెట్టి, రాజుగౌడ్, మరాఠీ



జగ్రు, షేక్ సైలాని, మలయాళ పోశెట్టి, పోచారం గ్రామస్తులు ఉన్నారు.

## కుటుంబ సమేతంగా దసరా జరుపుకున్న నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా మాక్లూర్ గ్రామంలోని తన వ్యవసాయ క్షేత్రంలో కుటుంబ సమేతంగా శమీ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు ఆయన సోదరుడు బిగాల మహేష్ గుప్తా కుటుంబ సమేతంగా ఈ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిగాల గణేష్ గుప్తా గ్రామంలోని ఆయన సొంత వ్యవసాయ క్షేత్రంలో షమీ పూజను నిర్వహించారు. అదేవిధంగా నిజామాబాద్ ప్రజలందరికీ ఆయన విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నిజామాబాద్ ప్రజలందరికీ అమ్మవారి ఆశీర్వాదాలు మెండుగా ఉండాలని కోరుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో అన్నదమ్ములు ఇద్దరు మృతి

**దసరాకు అమ్మమ్మ ఇంటికి అని వెళ్లి తిరిగి వస్తుండగా మృత్యువు ఒడిలోకి**

**మృతులు తిరుమలగిరి మండలం మాలిపురం గ్రామ వాసులు గా గుర్తింపు**

**తుంగతుర్తిలో అలుముకున్న విషాద ఛాయలు...**







టైమ్స్ అఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి (మం) బండరామారం ఎక్స్ రోడ్డు వద్ద గురువారం రాత్రి అందాల ఒకటి గంటల ప్రాంతంలో అదుపుతప్పిన బైక్ చెట్టుకు ఢీకొనడం తో,తిరుమలగిరి మండలం మాలిపురం గ్రామానికి చెందిన వేముల నాగరాజు (26), వేముల కవి రాజు అలియాస్ (కార్తీక్) (24) ఇరువురు మృతి చెందారు. మృతుల్లో అన్న కానిస్టేబులగా వేముల నాగరాజు హైదరాబాదులోని ఇబ్రహీంపట్నంలో పని చేస్తున్నాడు. తమ్ముడు కవి రాజు ఆర్టీసీ కండక్టర్ కాంట్రాక్టు ఉద్యోగం చేసుకుంటూ ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్నట్లు బంధువులు తెలియజేశారు. తండ్రి దేవయ్య ప్రవేట్ డ్రైవర్ గా తల్లి మంగమ్మ కూలి నాలి పనులు చేసుకుంటూ తన కొడుకులను 25 సంవత్సరాల శ్రమతో వారు ఉద్యోగాల వరకు తీసుకువచ్చి మా కష్టాలు ఇక తీరుతాయి అని అనుకుంటున్నా సమయంలోనే ఇంతలోనే మృత్యు ఒడిలోకి వెళ్లి యాక్సిడెంట్ కు గురై చనిపోయారని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. .తుంగతుర్తికి అమ్మమ్మకు ఇంటికి దసరా పండుగకు వచ్చి తిరిగి హైదరాబాద్ కు వెళ్తుండగా ప్రమాదం తుంగతుర్తిలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు,తుంగతుర్తి ఎస్ఐ క్రాంతి కుమార్ తెలియజేశారు.

## దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ముగింపు...

**కొనసాగుతున్న నిమజ్జనాలు...**



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలో పది రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. భక్తులు పది రోజులు ఉపవాస దీక్షలతో అమ్మవారికి విశేష పూజలు,కుంకుమా ర్చనలు,యజ్ఞ హెూమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నిత్యం ఉదయం, సాయంత్రం వేళల్లో వివిధ రూపాలలో అమ్మవారిని అలంకరించగా, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలిచారు. సాధారణంగా దసరా పండుగ తర్వాత నిమజ్జనం నిర్వహించడం ఆనవాయితీ అయినప్పటికీ, ఈ సంవత్సరం గురువారం దసరా పండగ ఉండడంతో, అమ్మవారి నిమజ్జనం శుక్రవారం కాకుండా నేడు కూడా కొన్ని గ్రామాలలో నిర్వహించారు. మండలంలోని జైతాపూర్ గ్రామంలో దసరా పండుగ రోజే దుర్గామాత నిమజ్జన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. జానకంపేట్, ఎమ్మెస్సిఫారం, మంగల్పాహాడ్, ఏఆర్పీ క్యాంప్ గ్రామాలలో మాత్రం నేడు దుర్గామాత నిమజ్జనోత్సవ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. జైతాపూర్ గ్రామంలో నిమజ్జనం సందర్భంగా శోభాయాత్ర కన్నులపండువగా సాగింది. సాంప్రదాయబద్ధంగా యువకులు, యువతులు, చిన్నారులు, మహిళలు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. గురువారం ఉదయం ప్రారంభమైన ఈ శోభయాత్ర రాత్రి వరకు కొనసాగింది. అనంతరం భక్తులు అమ్మవారిని బాసరలోని గోదావరి నదిలో నిమజ్జనం చేశారు.

## ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, సాయుధ పోరాట వీరులు బొమ్మినేని తిరుపయ్య(98) గురువారం తెల్లవారుజామున అనారోగ్య కారణాలతో మృతి చెందారు. గాంధీ జయంతి రోజేస్వాతంత్ర సమరయోధులు తిరపయ్య మృతి చెందాడని గ్రామస్తులు చర్చించుకున్నారు. తిరపయ్యకు భార్య, ఇద్దరుకుమారులుఉన్నారు. తిరపయ్య మృతి పట్ల గ్రామంలోని పలువురు నాయకులు, మండలాధికారులు, కుటుంబ సభ్యులు తదితరులునివాళులర్పించారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
04-10-2025
4

# క్రికెట్ టోర్నమెంట్‌ను అన్ని విధాలుగా తీర్చిదిద్దే సాధనంగా భావించాలి

- యువత సన్మార్గంలో నడిచినప్పుడే దేశ భవిష్యత్తు
- ఆరోగ్యంగా ఉంటూ మంచి ఆశయాలతో, పట్టుదలతో ముందుకు సాగాలి
- నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య
- మోగుపాల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో సరికొత్త ఆలోచన విధానం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

ఈ క్రికెట్ టోర్నమెంట్ ను కేవలం ఒక ఆట మాత్రమే కాకుండా సమాజాన్ని - యువతను నైతికంగా, శారీరకంగా, మానసికంగా బలంగా తీర్చిదిద్దే ఒక మంచి సాధనంగా భావించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సూచించారు. కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా యువత డ్రగ్స్, చెడు వ్యసనాలకు దూరంగా ఉండేందుకు యువత కోసం "మత్తు పదార్థాలు వద్దు - క్రీడలే ముద్దు" అనే నినాదంతో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య పాల్గొన్నారు. నిజామాబాద్ డివిజన్ పరిధిలోని మొగుపాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రెసిడెన్సీ పాఠశాల మైదానంలో 13 గ్రామాల నుంచి 13 జట్లను ఏర్పాటు చేసి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యువత డ్రగ్స్, చెడు వ్యసనాలకు దూరముగా ఉండేందుకు యువత కోసం క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని గత నాలుగు రోజులుగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రియమైన యువకులకు మీరందరూ ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో ఉత్సాహంగా పాల్గొని ఆటలో స్ఫూర్తిని చూపినందుకు హృదయపూర్వకంగా అభినందించారు. ఇది కేవలం ఒక ఆట మాత్రమే కాదు, మిమ్మల్ని నైతికంగా, శారీరకంగా, మానసికంగా బలంగా తీర్చిదిద్దే ఒక మంచి సాధనంగా కూడా భావించాలన్నారు. సమాజంలో యువత పెద్ద ఎత్తున మత్తుపదార్థాల వైపు ఆకర్షితమవుతోందని, ఇది ఒక ప్రమాదకరమైన మార్గం అన్నారు. ఒక్కసారి ఆ వ్యసనాల్లోకి అడుగుపెడితే జీవితాన్ని పూర్తిగా నాశనం చేసుకునే ప్రమాదం ఉందని గుర్తు చేశారు. యువత దేశ భవిష్యత్తు, మీరు ఆరోగ్యంగా ఉంటూ మంచి ఆశయాలతో, పట్టుదలతో ముందుకు సాగాలని, ఇలాంటి క్రీడా కార్యక్రమాలు మీకు సానుకూలమైన దారిలో దిశానిర్దేశం చేస్తాయన్నారు. మిమ్మల్ని వ్యసనాల నుంచి దూరంగా ఉంచి సహజీవనాన్ని, క్రమశిక్షణను, మానవతను నేర్పుతాయన్నారు. ముఖ్యంగా మన బాధ్యతలు మనమే గుర్తించాలని, మంచి స్నేహితులను, మంచి అలవాట్లను ఎంచుకోవాలన్నారు. మీరు చేసిన ప్రతి మంచి పని మీ కుటుంబాన్ని, సమాజాన్ని గర్వపడేలా చేస్తుందన్నారు. అనంతరం క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏసిపి రాజా వెంకటరెడ్డి, సౌత్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. సురేష్ కుమార్, మొగుపాల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జెడ్. సుస్మిత, 13 క్రికెట్ జట్ల యువత, పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అహింసావాది జాతిపిత.. ఆశయాలు సాధిద్దాం

## తాటికొండ సీతయ్య ఎక్స్ ఎంపీపీ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని బండరామారం గ్రామం లో గాంధీజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించిన బి ఆర్ ఎస్ శ్రేణులు.భారత స్వాతంత్ర్య ఉద్యమానికి సారాధ్యం వహించి అహింసా మార్గం లో స్వాతంత్ర్యన్ని సాధించిపెట్టిన మహనీయుడు మహాత్మాగాంధీ అన్నారు.వారియొక్క ఆశయాలను. త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియచేద్దామని అన్నారు.ఈ కార్యక్రమంలో అకారపు భాస్కర్. కొల్లూరి మహేందర్. కోటమర్తి సైదులు. కాసాని కుమారస్వామి. మనోజ్. సోమన్న. చల్ల వెంకన్న. కొల్లూరి యాదయ్య. ఆకారపు వెంకన్న. ఉప్పుల ఎల్లయ్య. ఉప్పుల సోమయ్య.పాల్గొన్నారు.

# "ఘనంగా గాంధీ జయంతి వేడుకలు"



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

గాంధేయ మార్గం అందరికి అనుసరణీయమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, అదనపు కలెక్టర్ అంకిత్ అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని గురువారం నిజామాబాద్ నగరంలోని గాంధీచౌక్ లో గల మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఇరువురు జాతి నేతలు దేశానికి అందించిన సేవలను కొనియాడారు. మహాత్ముడు చూపిన బాటలో పయనిస్తూ దేశాభ్యున్నతికి, సమాజ హితానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. జయంతి వేడుకలలో వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు, ఆయా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బిజెపి మండల సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లు దృష్టిలో పెట్టుకొని బీజేపీ మండల పార్టీ ఆఫీసులో మండల అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యంలో మండల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో అన్ని ఎంపీటీసీ, జడ్పీటీసీ మరియు గ్రామ పంచాయతీ, వార్డ్ నెంబర్స్ గా స్థానాలలో పోటీ చేయాలని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులుమద్దినేని వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గోదా మంగయ్య, అధ్యక్షులు బక్క సత్తిమూర్తి,మాజి అధ్యక్షులు ఆలస్యం వీరప్రసాద్, కృష్ణా,నాయకులు కోరిపెల్లి శ్రీను, అనగాని రామారావు, చెన్నూరి నాగచారి, షేక్ సిద్దుమియా, కోట సికిందర్,నరసింశెట్టి కృష్ణా య్య, చింతలా తతారావు,సిధార్ధ, హేమంత్, బల్లి పిచ్చరావు, దేశాన్ని గోపాలరావు,శ్రీనివాసరెడ్డి, వేముల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# సాయిబాబా ఆలయ 15వ వార్షికోత్సవం...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయ 15వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం నుండి ప్రారంభమయ్యాయి.ఆలయ వ్యవస్థాపకులు వెంకటేశ్వర శర్మ తెలిపిన వివరాల ప్రకారం,ఈ వార్షికోత్సవ వేడుకలు, బాబా సత్సంగం మూడు రోజుల పాటు వైభవంగా జరగనున్నాయి. వార్షికోత్సవంలో భాగంగా శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం సాయిబాబా నామస్మరణ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సచ్చరిత, సాంస్కృతిక కార్యక్రమాలు, క్విజ్ పోటీలు నిర్వహించారు.నేడు స్వచ్చిరతపై వివరణ కార్యక్రమం నిర్వహించనున్నారు.రేపు సద్గురువుల పటాలను ఊరేగింపు కార్యక్రమం నిర్వహించనున్నారు. దీంతో పాటు,బాబా వలన కలిగిన అనుభవాలు పంచుకోవడం,బాబా అభిషేకాలు, ప్రత్యేక పూజలు, క్విజ్ ఫైనల్స్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. వేడుకల ముగింపు సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఉంటుందని వెంకటేశ్వర శర్మ తెలిపారు.ఆలయ వార్షికోత్సవంలో పాల్గొని బాబా ఆశీస్సులు భక్తులను ఆలయ వ్యవస్థాపకులు కోరారు.

# లిఫ్ట్ పేరుతో దారుణం..

## మహిళ హత్య, బంగారం చోరీ...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

మహారాష్ట్రకు చెందిన మహిళను దారుణంగా హత్య చేసి,ఆమెపై ఉన్న బంగారు ఆభరణాలను దుండగులు ఎత్తుకెళ్లిన సంఘటన ఎడపల్లి మండలంలో చోటుచేసుకుంది.హత్యకు గురైన మహిళ మృతదేహాన్ని ఆటోలో తరలిస్తుండగా గ్రామస్తులు పట్టుకొని నిందితుడిని పోలీసులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా, కొండల్ వాడికి చెందిన శీలంవార్ లింగవ్వ (55) అనే మహిళ బతుకమ్మ పండుగ నిమిత్తం జమ్లం లోని తన కూతురి ఇంటికి వచ్చింది.ఈ క్రమంలో, గతనెల 28న ఆమె పోచారం గ్రామంలోని తన చెల్లెలి కొడుకు ఇంటికి వెళ్లడానికి దూపల్లి గేట్ వద్దకు చేరుకుంది.అక్కడికి వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి బైక్ మీద ఆమెకు లిఫ్ట్ ఇచ్చాడు.ఈ అదునుగా తీసుకుని,ఆవ్యక్తి లింగవ్వను బలంగా ఆయుధంతో తలపై మోది హత్య చేశాడు.అనంతరం, ఆమె ధరించిన బంగారు ఆభరణాలను దోచుకొని పారిపోయాడు.హత్య తర్వాత ఆ దుండగుడు మృతదేహాన్ని జైతాపూర్ గ్రామ శివారులోని చెరుకు తోటలో పడేశాడు.ఈ దారుణ ఘటన జరిగిన కొన్ని రోజుల తర్వాత, గురువారం అర్ధరాత్రి సమయంలో జైతాపూర్ గ్రామానికి చెందిన పురుమెటి బాలకృష్ణ అనే వ్యక్తి ఆ మహిళ మృతదేహాన్ని తన ఆటోలో తరలిస్తుండగా గ్రామస్తులు పట్టుకున్నారు.శవాన్ని గోనెసంచిలో చుట్టి ఉంచడంతో,అది పూర్తిగా కుళ్ళిపోయిన స్థితిలో ఉంది. వెంటనే గ్రామస్తులు ఆటో డ్రైవర్‌ను పట్టుకొని పోలీసులకు అప్పగించారు.ఈ హత్య, దొంగతనం కేసులో పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం అతడిని విచారిస్తున్నారు.

# "పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆయుధ పూజా"

## పూజ కార్యక్రమం నిర్వహించిన పోలీస్ కమీషనర్



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లలో విజయదశమి పండుగ పురస్కరించుకొని విజయదశమి ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయాన్ని పాటిస్తూ ఆయుద పూజ, వాహనాలకు పూజా, బి.డి టీమ్ సామాగ్రికి పూజా కార్యాక్రమాన్ని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య నిర్వహించారు. ఆయుద పూజా అనంతరం పోలీస్ కమిషనర్ ఎ.కె - 47 ఆయుదంతో 5 రౌండ్లు గాలిలో కాల్పులు జరిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ అందరికి శుభాలు చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు డి.సి.పి (అడ్మిన్) జి. బస్వారెడ్డి, అదనపు డి.సి.పి (ఎ.ఆర్ ) రామచందర్ రావు, రిజర్వు ఇన్స్పెక్టర్స్ శ్రీనివాస్, తిరుపతి, శేఖర్ బాబు, ఎమ్.టి సెక్షన్ పోలీస్ సిబ్బంది, బీ.డీ టీం సిబ్బంది, ఆర్మ్డ్ రిజర్వు సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి మాలదారులకు భిక్ష


టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

నాగులవంచదుర్గమ్మ అమ్మవారి గుడి వద్ద అమ్మవారి మాలదారులైన మహా భక్తులకు భిక్ష చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# బాపూనగర్ పంచాయతీ ట్రాక్టర్ బ్యాటరీ చోరీ...





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలో వరుస దొంగతనాలు కలకలం సృష్టిస్తున్నాయి.ప్రతీరోజు ఎక్కడో ఒక చోట దొంగతనాలు జరుగుతూనే ఉండటంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. తాజాగా,బుధవారం రాత్రి భాపునగర్ గ్రామ పంచాయతీ ట్రాక్టర్ బ్యాటరీని గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. దీనిపై పంచాయతీ సెక్రటరీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గతంలో సైతం ఇదే జిపి ట్రాక్టర్ బ్యాటరీని, అలాగే ట్రాక్టర్ టైర్లను సైతం గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినట్లు ఆమె తెలిపారు. ఇప్పటికే నిధులు లేక అనేక అభివృద్ధి పనుల్లో ఇబ్బందులు పడుతున్న తమకు, ఇలా జిపి ఆస్తులు చోరీకి గురికావడం మరింత ఆందోళన కలిగిస్తోందని సెక్రటరీ ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో దొంగతనాలు రోజురోజుకూ పెరుగుతున్నా,పోలీసులు వాటిని అరి కట్టడంలో, నేరస్థులను పట్టుకోవడంలో విఫలమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా, గ్రామీణ ప్రాంతాల్లో రాత్రివేళల్లో గస్తీని పెంచకపోవడం వల్లే ఈ దొంగతనాలకు అడ్డుకట్ట పడటం లేదని స్థానికులు వాపోతున్నారు.వరుస దొంగతనాలు జరుగుతుం డటంతో ప్రజలు రాత్రిళ్లు ఇళ్లలో ఉండాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడింది. పారిశుద్ధ్యం,ఇతర అత్యవసర పనులకు ఉపయోగపడే ట్రాక్టర్ బ్యాటరీలు, టైర్ల చోరీ కారణంగా, గ్రామ పంచాయతీ పనులకు కూడా ఆటంకం కలుగుతోందని అధికారులు తెలిపారు.దీనిపై ఉన్నతాధికారులు, పోలీసులు వెంటనే స్పందించి, దొంగతనాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, అలాగే వస్తువులను, నేరస్థులను వెంటనే పట్టుకోవాలని గ్రామస్తులు,సెక్రటరీ కోరుకుంటున్నారు.

# శాంతి, అహింసతో ఉద్యమాన్ని ముందుకు నడిపిన మహాత్ముడు గాంధీ



## నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కేశ వేణు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఎన్నో ఉద్యమాలు చేసి శాంతి, అహింస ద్వారా ఉద్యమాన్ని ముందుకు నడిపిన మహాత్ముడే గాంధీ అని నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కేశ వేణు అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా కాంగ్రెస్ భవన్ లో ఆ మహనీయుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం తిలక్ గార్డెన్ వద్ద ఉన్న లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి, గాంధీ చౌక్ లోని గాంధీ విగ్రహానికి నుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేశ వేణు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుకు రావడానికి మహాత్మా గాంధీ ఎంతో కృషి చేశారని, ఉప్పు సత్యాగ్రహం వంటి ఎన్నో ఉద్యమాలు చేసి శాంతి, అహింస ద్వారా ఉద్యమాన్ని ముందుకు నడిపిన గొప్ప నాయకుడని, స్వాతంత్ర్యం సిద్ధించడంలో ఎంతో మంది మహానుభావులు ఉంటే అందులో మొదటి వరుసలో గాంధీ వున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు సంతోష్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు యాదగిరి, మీసాల సుధాకర్ రావు, బంటు బలరాం, ప్రమోద్, ప్రీతం, వినయ్, సుభాష్ జాదవ్, మెయిన్, సలీం, ముశ్న పటేల్ తదితరులు పాల్గొన్నారు.

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

శనివారం,
04-10-2025



## అమ్మవారి శోభయాత్రలో సీపీ సాయి చైతన్య

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్





బోధన్ పట్టణంలోని మారుతీ మందిరం ప్రహరీ గోడ స్థలాన్ని శుక్రవారం జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పరిశీలించారు.దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శోభాయాత్ర పరిశీలించి అమ్మవారికి పూజలు నిర్వహించారు.అనంతరం మారుతి మందిరం వద్ద గల స్థలానికి సంబంధించిన సమస్యను ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ మహారాజ్ సీపీకి వివరించారు. ప్రహరీ గోడ ఏర్పాటును కొందరు అడ్డుకుంటున్నారని వివరించారు.ప్రహరీ గోడ నిర్మాణా సమస్యను పరిష్కరించాలని సీపీకి విన్నవించారు.బోజనశాల లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు.ప్రహరీ గోడ నిర్మాణం పూర్తయితే భక్తుల భోజనశాలకు ఇబ్బందులు ఉండవని అర్చకులు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గుండెడి శంకర్,ఏసీపీ శ్రీనివాస్,సీఐ వెంకటనారాయణ,తదితరులున్నారు.

## సొంత ఊరు దసరా వేడుకల్లో దిల్ రాజు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ప్రముఖ సినీ నిర్మాత దిల్ రాజు తన సొంత గ్రామమైన నర్సింగ్ పల్లి గ్రామంలో వారు కట్టించిన ఆలయం ఇందూరు తిరుమల గోవింద వనమాల క్షేత్రంలో జరిగిన దసరా వేడుకల్లో పాల్గొన్నారు. ఊరిలోని మిత్రులను బంధువులను అందరిని కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. తాము ఎంత బిజీగా ఉన్నా ఎక్కడ ఉన్నా కానీ దసరా రోజు తమ సొంత గ్రామమైన నర్సింగపల్లికి తప్పకుండా వస్తామని దిల్ రాజు అన్నారు. గ్రామాల్లోనే నిజమైన భారతదేశం ఉందని, గ్రామాల్లోనే ఆత్మ ఉందని అన్నారు. తమ గ్రామానికి వచ్చినప్పుడల్లా చాలా సంతోషంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దిల్ రాజు దంపతులతో పాటు ఆలయ ప్రధాన ధర్మకర్త నరసింహారెడ్డి దంపతులు, విజయసింహారెడ్డి దంపతులు, ఆలయ ప్రధాన అర్చకులు సంపత్ కుమార్ ఆచార్య, రోహిత్ కుమార్ ఆచార్య, విజయ్ స్వామి, అనిల్ స్వామి, నరాల సుధాకర్, నర్సారెడ్డి, మాజీ సర్పంచ్ సాయిరెడ్డి, ఎంపిటిసి రాములు, ప్రసాద్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



గాంధీ నగర్ లో ఇందిరమ్మ ఇంటికి దర్వాజా ఎత్తే ముహూర్త కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వంగూరి రమేష్ ,చింతకాని మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ,మాజీ ఎంపీటీసీ సభ్యులు ఓర్సు వీరభద్రం, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు జక్కుల అంజమ్మ, బత్తుల కొండలరావు, పాగా సతీష్ ,సైదులు, గాంధీనగర్ గ్రామనాయకులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకానిలో గాంధీ జయంతి అక్టోబర్ 2గురువారంమహాత్మా గాంధీ జయంతి సందర్భంగా చింతకాని మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘంఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికిపూలమాలలు వేసిఘనమైననివాళులర్పించారు .దేశానికి స్వాతంత్రం కోసం ఆయన జీవితాన్ని త్యాగంచేశారని సత్యాగ్రహం ద్వారాఅహింసా మార్గంద్వారా దేశానికి స్వాతంత్రాన్ని సిద్ధించాలని కొనిఆడారు.ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు నాగుబండివెంకటనారాయణ ,ప్రధాన కార్యదర్శి చల్లా కృష్ణారావు, కోశాధికారి కొండా దుర్గా శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు ,గౌరవాధ్యక్షులు వేములపల్లి సూర్య నారాయణ మరియు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కరరావు ,చెన్నకేశవ స్వామి దేవస్థానం చైర్మన్ ఎండపల్లి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు ,ఎస్కే పాషా, తల్లాడ మురళి ,నాగ బండి నాగరాజు, గ్రామస్తులు, ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరైగాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడినివాళులర్పించారు.

# ఎస్ఎన్వివిపిలో అలాయ్ బలాయ్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాదు నగరంలోని మాణిక్ భవన్ పాఠశాలలో 1988 – 89 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న బ్యాచ్ పూర్వ విద్యార్థులు యువమిత్ర యువజన సంఘం ఆద్వర్యంలో శుక్రవారం దసరా అలాయ్ బలాయ్ కార్యక్రమం నిర్వహించారు. శ్రీ నూతన వైశ్య ఉన్నత పాఠశాల (మానిక్‌భవన్)లో జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా బంగారం ఇచ్చిపుచ్చుకొని ఒకరినొకరు ఆలింగనం చేసుకొని దసరా శుభా కాంక్షలు తెలుపుకున్నారు. 35 సంవత్సరాల క్రితం మానిక్ భవన్ పాఠశాలలో చదివిన తామంతా యువమిత్ర యువజన సంఘంగా ఏర్పడి ప్రతి సంవ త్సరం అలాయ్ బలాయ్ కార్యక్రమం నిర్వహించుకుంటామని సంఘం అధ్యక్షుడు యంసాని రవీందర్ ఈ సందర్భంగా చెప్పారు. సంఘం ఆద్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఆపద సమయంలో తమతో చదువుకున్న విద్యార్థులకు అండగా నిలుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యువమిత్ర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి చింతల గంగాదాస్, కోశాధికారి మూడ వెంకటేష్, పీఆర్వో వారణాసి మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా దేవి శోభాయాత్ర

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్




దేవీ శరన్నవరాత్రి ఉత్స వాలు ముగియడంతో అమ్మవారి విగ్రహాన్ని నిమజ్జన శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు.బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివాలయం నుండి సార్వజనిక్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా అమ్మవారి శోభాయాత్ర ప్రారంభించారు. ఆలయంలో అమ్మవారికి గణేష్ శర్మ పూజలు నిర్వహించారు.అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన రథంలో ప్రతిష్టించారు.సబ్ కలెక్టర్ వికాస్ మహతో,తహసీల్దార్ విట్టల్,ఏసీపీ శ్రీనివాస్,సీఐ వెంకటనా రాయణ, సార్వజనిక్ అధ్యక్షులు శ్యామ్,ప్రధాన కార్యదర్శి పవన్,కోశాధికారి సందీప్,నాయకులు శరత్ రెడ్డి,దాము రథం ముందు కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. డప్పులు, బ్యాండ్ల చప్పుడు మధ్య పిల్లలు, మహిళలు, పెద్దలు, భక్తులు నృత్యాలు చేస్తూ, మాల ధరించిన మహిళలు మంగళహారతి పట్టుకొని అమ్మవారికి ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో నాయకులు దాము,పిట్ల సత్యం,రుద్ర సత్యం,శ్రీకాంత్ గౌడ్,అశోక్ రెడ్డి,శంకర్ రెడ్డి,రాములు యాదవ్,బెంజర్ గంగారాం, బీర్కూర్ శంకర్,మాసుల్ శ్రీను,గుంత గంగాధర్,గుండెడి శంకర్, హరికాంత్ చారి,ఈరపురం పోశెట్టి,జాకారం కిరణ్,ఐరేండ్ల రాజు,పూజారి లింగం తదితరులు పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మా గాంధీ 156వ జయంతివేడుకలు..

### మహాత్ముడి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



జాతిపిత మహాత్మా గాంధీ 156వ జయంతి పురస్కరించుకొని కేపీహెచ్ బి కాలనీ రోడ్ నెంబర్ 1లోని గాంధీజీ విగ్రహం వద్ద డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శేరి సతీష్ రెడ్డి. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ దేశం స్వాతంత్రర్యం సాధించడంలో మహాత్మా గాంధీ పాత్ర అపూర్వమైందని, ఆయన అహింసా సిద్ధాంతం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమైందని పేర్కొన్నారు. సత్యం, అహింస, సహనం అనే విలువలను గాంధీ ప్రజలకు బోధించారని, ఆ బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. అహింసే ఆయుధంగా శాంతి, సహనమే అతని మార్గంగా సత్యం, ధర్మమే ఆయన నినాదంగా దేశానికి స్వాతంత్రం అందించిన మహనీయులు మహాత్మా గాంధీ. ఆయన వేసిన పునాదులతోనే, దేశంలో శాంతి, విభిన్న వర్గాల సమైక్య జీవన విధానం కొనసాగుతుంది. ప్రస్తుత సమాజంలో గాంధీ సిద్ధాంతాలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయని, దేశ అభివృద్ధి కోసం గాంధీ తత్త్వాలను ఆచరణలో పెట్టడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని అన్నారు. ఆయన సూచించిన మార్గంలో నడుస్తూ భిన్నత్వంలో ఏకత్వంగా అన్ని వర్గాల సమైక్య జీవన విధానాన్ని నిలబెట్టుకుంటూ దేశాన్ని ముందుకు నడిపిద్దామని అన్నారు. నేటి యువతకు గాంధీజీ సిద్ధాంతాలను, ఆదర్శాలను పాటించాలనే సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, గొట్టిముక్కల జస్వంత్ రావు, మేకల మైకేల్, సంజీవ రావు, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డైరెక్టర్ ఫణింద్ర, పొడుగు అప్పారావు, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, రాజేష్, దేవసహాయం రవి, శ్రీధర్ చారి, రామకృష్ణ, అరవింద, వనజ, వాణి, దీప్తి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

### పోచమ్మ దేవాలయం వద్ద అయ్యప్ప స్వాములకు అన్నదానం..

### ఎమ్మెల్యే కృష్ణా రావు..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం కేపీహెచ్ బి డివిజన్ పోచమ్మ దేవాలయం వద్ద అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, ప్రారంభించడం జరిగింది.. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలతో.. అమ్మవారు ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అలాగే దీక్షాపరులుకు ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు ఆలయ కమిటీ సభ్యులును ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభినందించారు.

## శ్రీ శ్రీ బ్యాంకెట్ హాల్ ప్రారంభోత్సవం..

### పాల్గొన్న జనసేన నాయకులు ప్రేమ్ కుమార్...

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కేపీహెచ్ బి కాలనీ పిఎన్ఆర్ ఎంపైర్ లో శ్రీ శ్రీ బ్యాంకెట్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమమునకు మేనేజింగ్ పార్ట్నర్ యాళ్ల వరప్రసాద్, ఎం .వి . రావు ఆహ్వాన మేరకు విశిష్ట అతిథిగా కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, పాల్గొని ఇరువురుకు వారి వ్యాపారం లో దిన దిన అభివృద్ధి చెందుతూ, ఇంకా మరికొన్ని వ్యాపార సంస్థలు ఏర్పాటు చేయాలని కోరుకుంటూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు మండలి దయాకర్, కొల్లా శంకర్ ,గడ్డం కిషోర్ నాగరాజు,దాసరి వెంకట్, గడ్డం వీర, వెంకట్ దొరబాబు , పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.




## నాగులవంచ గ్రామపంచాయతీలో గాంధీ, శాస్త్రి జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని



నాగులవంచ గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధానమంత్రి లాలబహదూర్ శాస్త్రి జయంతులను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గాంధీ, శాస్త్రి చూపిన మార్గమే ఈరోజు సమాజానికి దిక్సూచి అని పలువురు మాట్లాడారు. యువత వీరి ఆదర్శాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ లైన్‌మన్ సుధా శ్రీనివాసరావు, అసిస్టెంట్ లైన్‌మన్ కిషోర్, గ్రామపంచాయతీ సిబ్బంది భహాటం ఫణిరాజు, దేశబోయిన కొండలు, కందిమళ్ల బుచ్చిబాబు, మంద రాజ్‌కుమార్, బాషా సాహెబ్, తురక వెంకటేశ్వర్లు, పడిశాల గోపీ, కంభం పద్మ, పడిశాల యశోద, ఓర్సు పుష్ప, మార్కపూడి రాంబాబు, నెమలికొండ అప్పయ్యచారి, జానీ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల పొత్తుపై మల్లు భట్టి విక్రమార్కను కలిసిన సిపిఐ

### సానుకూలంగా స్పందించిన ఉప ముఖ్యమంత్రి

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్-సిపిఐ పొత్తు విషయమై సిపిఐ నాయకత్వం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మధిర క్యాంపు కార్యాలయంలో కలిసింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచుల స్థానాలపై పార్టీ పోటీ చేయదలచిన జాబితాను విక్రమార్కకు అందించారు. జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ "మేము ఇచ్చిన జాబితా విషయమై విక్రమార్క సానుకూలంగా స్పందించారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్-సిపిఐ కలిసి పనిచేసినట్లు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కలిసి ముందుకు సాగుతామని ఆయన హామీ ఇచ్చారు" అని తెలిపారు. అలాగే ఈ విషయమై కాంగ్రెస్ శ్రేణులకు కూడా దిశానిర్దేశం చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు టోట రామాంజనేయులు, ఏపూరి రవీంద్రబాబు, బెజవాడ రవీబాబు, ఎం.ఏ. రహీం, పావులూరి మల్లికార్జున్, కూచిపూడి రవీంద్రబాబు, మండల కార్యదర్శులు దూసరి గోపాలరావు (చింతకాని), యంగల ఆనందరావు (బోనకల్), జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, రాసాల మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.





since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆర్.దామోదర్ రెడ్డి మరణం తీరనిలోటు

- పార్టీ పట్ల విధేయత, సమయస్ఫూర్తి, ఓపిక ఈ తరం నాయకులకు దిక్సూచి దామోదర్ రెడ్డి
- అతని అకాల మరణం పార్టీకి తీరని లోటు
- ఐక్యరాజ్యసమితిలో ఉండటంతో దామోదర్ రెడ్డి అంతిమయాత్రలో పాల్గొనలేకపోతున్నానన్న చామల
- సంతాపం తెలిపిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి





టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి జిల్లా ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి ఆర్.దామోదర్ రెడ్డి మృతి పట్ల భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన మరణం పార్టీకి, రాష్ట్రానికి తీరని లోటన్నారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా, కార్యకర్తలకు అండగా, ప్రభుత్వానికి మార్గదర్శిగా నిలిచిన దామోదర్ రెడ్డి మరణం తీవ్రంగా కలచివేసిందని చామల పేర్కొన్నారు. ఆయన కుమారుడు సర్వోత్తమ రెడ్డితో అమెరికా నుంచి ఫోన్‌లో మాట్లాడానని తెలిపారు. ఐక్యరాజ్యసమితిలో ముఖ్యమైన సమావేశాలు ఉండటంతో అమెరికాలోనే ఉండాల్సి వస్తోందని, అందువల్ల దామోదర్ రెడ్డి అంతిమయాత్రలో పాల్గొన లేకపోతున్నానని చామల ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కే కాకుండా యావత్తు తెలుగు రాష్ట్రాల్లో యువతరానికి ఆయన ఆదర్శనీయ నాయకుడని, ఈ తరానికి దామోదర్ రెడ్డి నిజమైన దిక్సూచిగా నిలిచారని కొనియాడారు. ఆయన సమయస్ఫూర్తి, ఓపిక, విధేయతను ప్రతి నేతలోనూ అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా, లేకున్నా కార్యకర్తలకు అండగా నిలిచి పార్టీని ముందుకు నడిపించిన వ్యక్తి దామోదర్ రెడ్డి అని గుర్తుచేశారు. అలాంటి నేతను కోల్పోవడం పార్టీకి మాత్రమే కాదు రాష్ట్రానికే తీరని లోటని చామల కిరణ్‌కుమార్ రెడ్డి అన్నారు.

## గాంధీ 156 జయంతి వేడుకలు..

### ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కృష్ణా రావు..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



గాంధీ జయంతి సందర్భంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కెపిహెచ్ బి రోడ్ నెంబర్ వన్ లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద పూలమాలవేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యం ,అహింస శాంతి మార్గాల ద్వారా ప్రపంచానికి మార్గదర్శనంగా మహాత్మా గాంధీ నిలుస్తారని అహింసే ఆయుధంగా స్వాతంత్రం సాధించిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని గుర్తు చేశారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, బిఆర్ఎస్ నాయకులు పాతూరి గోపి, దినేష్ నాయుడు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా సాగిన అమ్మవారి చీరల వేలం పాట

టైమ్స్ ఆఫ్ వార్త–చింతకాని



నాగులవంచ క్వార్టర్స్‌లో కోట మైసమ్మ తల్లి, దుర్గమ్మ తల్లి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కనకదుర్గమ్మ అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా చీరల వేలం పాట జోరుగా సాగింది. గత 11 రోజులుగా జరిగిన విశేష పూజల అనంతరం అమ్మవారి హస్తంలో ఉన్న 18 కేజీల లడ్డూ ప్రసాదంను రూ.9,500లకు బట్టు తిరుపతిరావు కైవసం చేసుకున్నారు. కుంకుమ భరణి రూ.5,000లకు దుప్పటి ఉదయ్‌కుమార్, గంధంగిన్నెను రూ.3,650లకు కందరబోయిన నాగరాజు పొందారు. అమ్మవారికి ప్రతీ రోజు అలంకరించిన చీరలను భక్తులు పోటీ పడి కైవసం చేసుకున్నారు.

### వేలంలో చీరల ధరలు ఈ విధంగా నమోదయ్యాయి

అంబటి శాంతయ్య రూ.2,200, బాషెట్టి రూపశ్రీ రూ.3,400,మేకల అనిత రూ.2,700, దుంపటి ఉదయ్‌కుమార్ రూ.2,500, జొన్నలగడ్డ నాగభషణం రూ.2,500, వేముల రామకృష్ణ రూ.2,150, అనగాని వెంకన్న రూ.2,000, బల్లి లోకేష్‌రూ.1,900,చిప్పా పవన్‌కుమార్ రూ.1,750, బాషెట్టి రూపశ్రీ రూ.1,600, కే.యంటి యూత్ రూ.1,150, పుచ్చా రవికుమార్ రూ.1,100 భక్తుల ఉత్సాహం, గ్రామ పెద్దల సాన్నిహిత్యంతో కార్యక్రమం ఎంతో వైభవంగా సాగింది.

## వడ్డేపల్లి వారి ఇంట ఘనంగా దసరా పండగ ఉత్సవాలు..

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



విజయదశమి సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు నివాసం లో దసరా పండుగ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి.కూకట్ పల్లి శ్రీ చిత్తారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వాహన పూజ చేశారు. సాయంత్రం కూకట్ పల్లి రామాలయం నుండి ఊరేగింపుగా బయలుదేరి తాంద్రపాపారాయుడు సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన ధర్మధ్వజం (కాషాయ జెండా) ను ఎగురవేసి, అనంతరం షమీ పూజ (జాంబి చెట్టు పూజ) లో పాల్గొన్నారు. తరువాత శ్రీ పట్టాభి సీతారాముల వారి దర్శనం గావించి, రవాణ దహనం కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులను ఆత్మీయంగా ఆ లింగనం (అలై బలై) చేసుకొని దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు, మాట్లాడుతూ, “దసరా పండుగ అనేది చెడుపై మంచి విజయాన్ని సూచించే పండుగ. ఈ పండుగ మనకు ధర్మం, న్యాయం, నీతి విలువలను పాటించాలనే స్ఫూర్తిని కలిగిస్తుంది. సమాజంలో ఐకమత్యం, సోదరభావం మరింత బలపడాలని అందరికీ దసరా శుభాకాంక్షలు” అని తెలిపారు.



## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు..

### నివాళులు అర్పించిన టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

జాతిపిత మహాత్మా గాంధీ జీవితం యావత్తు ప్రపంచ మానవాళికి అనుసరణీయమని టిపిసిసి ఉపాధ్యక్షులు కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. గాంధీజీ జయంతి సందర్భంగా మూసాపేటలో, కెపిహెచ్ బి కాలనీ రోడ్ నెంబర్ వన్ లో ఉన్న ఆయన విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి రమేష్ పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. స్వాతంత్ర సమరంలో ముందుండి ఉద్యమాన్ని నడిపించి దేశానికి బానిసత్వం నుండి విముక్తి కల్పించిన మహనీయుడని రమేష్ కీర్తించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ , బి బ్లాక్ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఏస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, సేవా దళ్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రూ.698 కోట్లు తాగేశారు

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

గతేడాది కన్నా ఈసారి మద్యం అమ్మకాలు పెరిగాయి. గత సంవత్సరంతో పోలిస్తే ఈసారి ఏడు శాతం మద్యం అమ్మకాలు పెరిగాయని ఎక్సైజ్ శాఖ తెలిపింది. 2024 సెప్టెంబర్ లో రూ. 2,838 కోట్ల మద్యం అమ్మకాలు జరగ్గా ఈ సంవత్సరం సెప్టెంబర్ నెలలో రూ. 3,048 కోట్లు మద్యం విక్రయాలు జరిగాయని ఎ క్సైజ్ శాఖ పేర్కొంది. 2024లో సెప్టెంబర్ నెలలో 28.81 లక్షల కేసులు ఐఎంఎల్ లిక్కర్ అమ్మకాలు జరగ్గా 2025లో 29.92 లక్షల కేసుల లిక్కర్ అమ్మకాలు జరిగాయి. 2024 లో 39.71 లక్షల కేసుల బీర్లను ఎక్సైజ్ శాఖ విక్రయించగా ఈ సంవత్సరం 36.46 లక్షల కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయని అధికారులు తెలిపారు. ఈ సంవత్సరం.. సెప్టెంబర్ 29న రూ.278 కోట్లు. సెప్టెంబర్ 30న రూ.333 కోట్లు. అక్టోబర్ 1న రూ.86.23 కోట్ల అమ్మకాలు జరగ్గా, గత సంవత్సరంతో పోలిస్తే ఈ మూడు రోజులకు సంబంధించి మద్యం అమ్మకాలు 60 నుంచి 80 శాతంగా పెరిగాయని ఆబ్కారీ శాఖ పేర్కొంది. ఈ మూడురోజులు కలిపి (దసరా పం డుగకు) రూ. 698 కోట్ల లిక్కర్ వ్యాపారం జరిగిందని అధికారులు తెలిపారు. గత ఏడాది ఇదే సమయంలో (మూడు రోజుల్లో) రూ.530 కోట్ల లిక్కర్ వ్యాపారం జరిగింది. ఈ ఏడాది దసరాకు (ఈ మూడు రోజుల్లో) రూ.698 కోట్ల 33 లక్షల లిక్కర్ విక్రయాలు జరిగాయని అధికారులు తెలిపారు.

## కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా దసరా మహోత్సవాలు..

### ముఖ్య అతిధిగా పి.ఎ. సి చైర్మన్ అరేకపూడి గాంధీ ..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



దసరా పర్వదిన శుభసందర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని అంబిర్ చెరువు కట్టమీద, శివమ్మా కాలనీ రామాలయం వద్ద, డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో దసరా పండుగ ఉత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిధిగా హాజరైన శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ. సి చైర్మన్ అరేకపూడి గాంధీ . దసరా ఉత్సవాల్లో భాగంగా జమ్మిచెట్టుకు పూజ చేసి, బాణసంచా కాల్చి , రావణాసురుని బొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ విజయదశమి మీకు కొత్త విజయాలు, ఆనందాలు, ప్రేమలు, ఉత్సాహం తీసుకురావాలని.. ఆ దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటూ అందరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియచేసారు. కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగానే ఈసారికూడా దసరా పండుగ ఉత్సవాలను పెద్దఎత్తున నిర్వహించుకునేందుకు సహకరించిన ప్రతిఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియచేసారు. డివిజన్ ప్రలందరికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎస్పి ముంపు, వరద బాధితుల సమావేశం..

### 5న నవీపేట్ లోని రఘుపతి రెడ్డి కల్యాణ మండపం...

### వరద వాస్తవాలు, కార్యాచరణకై చర్చ...

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి / నవీపేట్

శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు (ఎస్ఆర్ఎస్పి) పైన ముంపు, వరదకు కారణాలపై చర్చించి, సమస్యను శాశ్వతంగా పరిష్కారం చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేసేందుకు బాధిత గ్రామాలు, రైతులు స్వచందంగా కదిలి రావాలని న్యాయవాది బి.మనోహర్ (మాజీ డీఎస్పి) కోరారు. ఆదివారం (ఈనెల 5న ) నవీపేట్ మండల కేంద్రంలోని రఘుపతి రెడ్డి కళ్యాణ మండపంలో మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం ఉంటుంది.ఈ సమావేశంలో బోధన్, ముదోల్, ఆర్మూర్, నిర్మల్, బాన్సవాడ నియోజకవర్గంలోని వరద ముంపు గ్రామాల ప్రజలు, రైతులు రావాలని కోరారు. ముఖ్యంగా ఎస్ఆర్ఎస్పి ప్రాజెక్టుపైన ఉన్న గ్రామాలు, పంట పొలాలు ఎప్పుడులేని విధంగా ముంపునకు గురి అవుతున్నాయి. దీనిపై కారణాలను విశ్లేషణ చేసి సమస్య పరిష్కారానికి ఒక చర్చ చేయాలని కోరారు. వాస్తవాలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేద్దామని కోరారు. ఆ తర్వాత ప్రజా ప్రతినిధులు, అధికారులకు వాస్తవాలను తెలియజేస్తూ వినతి పత్రాలు ఇవ్వాలని అన్నారు. అందుకు వరద ముంపు బాధిత గ్రామాల ప్రజలు, రైతులు స్వచందంగా తరలి రావాలని కోరారు.

### నష్ట పరిహారం కోరడం హక్కు...

ఎప్పుడులేని విధంగా వరద రావడం,ముంపునకు గురి కావడం జరుగుతుంది.ఇలాంటి సమయంలో బాధితులు నష్ట పరిహారం కోరడం మన హక్కు.అలాగే ఇలాంటివి జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వాన్ని కోరాలి. అయితే దీనిపై కొన్ని స్థానికంగా జరిగిన తప్పిదలను గుర్తించడం జరిగింది.వీటిపై చర్చించి వాస్తవాలను ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందని మనోహర్ తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరు సమావేశానికి హాజరై చర్చించాలని కోరారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
04-10-2025


# నేడే ఎడపల్లిలో సద్దుల బతుకమ్మ..

- బతుకమ్మ ఆలస్యానికి బిన్నకథనాలు...
- 65ఏండ్లుగా ఆనవాయితీ...
- ఆడపడుచుల కోసమే ఆలస్యంగా బతుకమ్మ..





**టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి**

పండగపూట ఇంట్లో ఆడపడుచులు వుంటే ఆనందం రెట్టింపు అవుతోందని ఆలస్యంగానైనా వారి సమక్షంలో పండగ జరుపుకోవాలనే సంప్రదాయం ఎడపల్లి మండల కేంద్రంలో ఆనవాయితీగా కొనసాగుతుంది. రాష్ట్రవ్యాప్తంగా దసరా పండగకు ముందు బతుకమ్మ పండగను నిర్వహిస్తారు.కానీ ఎడపల్లి మండల కేంద్రంలో మాత్రం అలా జరుపుకోరు. దసరా అనంతరం ఐదు రోజులకు అంగరంగ వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. 66ఏండ్లకు పైగా వస్తున్న ఆచారాన్ని నేటికీ కొనసాగిస్తున్నారు. ఇందుకోసం ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి ఏటా దసరా తరువాత పౌర్ణమికి ముందు ఇక్కడ భిన్నంగా బతుకమ్మ పండగ నిర్వహిస్తారు. సుమారు 2వేలకు పైగా బతుకమ్మలను పేర్చి ఆడుతారు.స్థానికులు తెలిపిన రెండు కథలు వేర్వేరుగా ప్రచారంలో ఉన్నాయి.వీటి ఆధారంగానే బతుకమ్మను కొనసాగిస్తున్నారు.



## దసరా తర్వాత 5 రోజులకు బతుకమ్మ నేపథ్యం...

పూర్వకాలంలో ఎడపల్లి సంస్థానం దేశ్‌ముఖ్‌ల పాలనలో ఉండేది. ఏడు గ్రామాలు వీరి పాలనలో కొనసాగేవి. దసరా పండగకు పుట్టింటి ఆడపడుచులు అత్త వారింట్లో ఉంటారు. దీంతో ఎడపల్లిలో దసరా అనంతరం భిన్నంగా బతుకమ్మ పండుగ నిర్వహించడానికి ఒక కథనం ఉంది. దసరా పండగకి ఆడపడుచులు అత్తవారింట్లో ఉంటారు. దసరాకు ముందు బతుకమ్మ పండగ నిర్వహిస్తే ఆడపడుచు లందరూ వచ్చే అవకాశం ఉ ండదని పూర్వకాలంలో ఈ ప్రాంతానికి పాలించిన రాణి నూతన సంస్కృతికి నాంది పలికారని ప్రచారంలో ఉంది.దసరా తరువాత బతుకమ్మ పండగ నిర్వహిస్తే ఆడపడుచులతో పాటు వారి కుటుంబ సభ్యులు, ఇంటి కోడళ్లు అందరూ ఐక్యతగా పండగలో పాలుపంచుకుంటారు.అందరితో కలిసి పండగని ఘనంగా నిర్వహించుకోవచ్చనే భావనతో దసరా తరువాత 5వ రోజు పౌర్ణమికి ముందు బతుకమ్మను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.కానీ ఈ ఏడు దసరా తర్వాత 3వ రోజుకే బతుకమ్మను నిర్వహిస్తున్నారు.

మరో కథ.. : దేశ్‌ముఖ్‌ల పాలనలోనే 66 సంవత్సరాల క్రితం బతుకమ్మను దేశ్‌ముఖ్‌ల గడిలో అంగరంగ వైభవంగా జరిపేవారు.ఈ గ్రామం గతంలో దేశ్‌ముఖ్‌ల పాలనలో ఉండేది. గ్రామస్తులంతా కలిసి దేశ్‌ముఖ్ గడి వద్దనే బతుకమ్మ ఆడేవారు. దేశ్‌ముఖ్‌ల సిపాయి తుపాకీ పేల్చిన తర్వాత బతుకమ్మలను నిమజ్జనానికి బయలు తీసుకువెళ్లేవారు.అయితే బతుకమ్మ పండుగ రోజు దేశ్‌ముఖ్‌ల సిపాయి తుపాకీ పేల్చే సమయంలో మరో సిపాయికి తుపాకీ గుండు తగలడంతో మృతిచెందాడు.ఆరోజు మృతిచెందిన సిపాయి శవాన్ని,బతుకమ్మ ను ఉరేగించడం గ్రామానికి మంచిది కాదని భావించారు.అలాగే సిపాయి మృతిని ముట్టుడుగా భావించి ఆ సంవత్సరం నుంచి బతుకమ్మ పండగ దసరాకు ముందు జరపడం మానేశారు. అప్పటి నుంచి దసరా తర్వాత బతుకమ్మ ఆడటం ప్రారంభించారు.ఇదే ఆనవాయితీ ఇప్పటికీ కొనసాగుతుంది.

## బతుకమ్మకు ఏర్పాట్లు...

బతుకమ్మ పండుగ కోసం గ్రామస్తులు 10రోజుల ముందు నుంచే గునక పూలను సేకరిస్తారు. వీటితో పెద్దపెద్ద బతుకమ్మలను తయారు చేస్తారు. ఒక్కో బతుకమ్మను నిలువెత్తు కంటే ఎత్తుగా పెద్దపెద్దగా చేయడానికి పోటీపడతారు. నేడు ఎడపల్లి మండలకేంద్రంలో బతుకమ్మ ఉత్సవాలు ఉండటంతో ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఈ రోజు సాయంత్రం 4 గంటలకు గఢీ వద్దకు మహిళలు చేరుకుంటారు. ముందుగా గఢీ ముందర ఉన్న హనుమంతుని గుడి వద్దకు మహిళలు బతుకమ్మలతో చేరుకుంటారు. గంటసేపు బతుకమ్మ ఆటఆడిన తర్వాత గైనిలోకి తీసుకువెళ్లి అక్కడ ఆడిన తర్వాత చెరువుకట్టపై నిమజ్జనానికి తీసుకెళ్తారు.

## ఆనవాయితీగా వస్తుంది.

మా గడిలో తాతల కాలం నుంచి బతుకమ్మ ఆటను ఆడుతున్నారు. ముందుగా ఇక్కడే మొదలయ్యేది. గతంలో జరిగిన సంఘటన వల్ల దసరాకు ముందు కాకుండా దసరా తర్వాత జరపాలన్న ఉద్దేశంతో ఆనవాతీగా కొనసాగిస్తూ వస్తున్నారు.మహిళలు, గ్రామ ఆడపడుచులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలి.

**రామారావు దేశ్‌ముఖ్, ఎడపల్లి**

# జమాతే హైలథీస్ హుజురాబాద్ అధ్యక్షుడిగా చాంద్ పాషా

**టైమ్స్ ఆఫ్ వార్త, కరీంనగర్:-**





కరీంనగర్ జిల్లా హుజురాబాద్ జమాతే హైలథీస్ కమిటీ అధ్యక్షుడిగా మహమ్మద్ చాంద్ పాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం హుజురాబాద్ మసీదులో నిర్వహించిన సమావేశంలో మహమ్మద్ చాంద్ పాషా ను అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా కమిటీ పూర్తి కార్యవర్గాన్ని నియమించారు. జమాతే హైలథీస్ అధ్యక్షుడిగా మహమ్మద్ చాంద్ పాషా, కార్యదర్శిగా ఎండి అక్బర్ పాషా, కోశాధికారిగా రాజ్ మహ మ్మద్, ఉ పాధ్యక్షులుగా జాఫర్, హైమత్, జాయింట్ కార్యదర్శులుగా యూసఫ్, ఇస్మాయిల్ లు ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా కమిటీ నూతన అధ్యక్షుడు చాంద్ పాషా మాట్లాడుతూ, జమాత్ హైలథీస్ కమిటీ ఆధ్వర్యంలో సంఘం బలోపేతానికి, సంఘం సభ్యుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గతంలో కమిటీలో ముఖ్యపాత్ర పోషిస్తూ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. ఇదే స్ఫూర్తితో అందరి సహకారంతో కార్యక్రమాలు చేపడతామన్నారు. జమాతే హైలథీస్ కమిటీ ఆధ్వర్యంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా కమిటీ దృష్టికి తీసుకురావాలని, సభ్యులందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, సేవలు అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జమాతే హైలథీస్ సభ్యులు పాల్గొన్నారు.

# కొండారెడ్డిపల్లికి సీఎం రేవంత్‌రెడ్డి

## సీఎం రాకతో అన్ని అభివృద్ధి పనులు పూర్తి

**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**

విజయదశమిని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తన స్వగ్రామమైన అచ్చంపేట నియోజకవర్గంలోని కొండారెడ్డి పల్లికి గురువారం చేరుకున్నారు. ఈనేపథ్యంలో గ్రామంలోని ఆంజనేయ స్వామి గుడికి చేరుకొని కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జమ్మి కార్యక్రమం, అలయ్ బలయ్ ను నిర్వహించారు. కాగా, కొండారెడ్డిపల్లి గ్రామానికి రూ.200 కోట్ల అభివృద్ధి పనులను చేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి పనుల్లో.. పాలశీలీకరణ కేంద్రం, బీసీ కమ్యూనిటీ హాల్, ఎస్సీ కమిటీ హాల్, గ్రంథాలయం, గ్రామపంచాయతీ, పిల్లల ఆటస్థలం, పాఠశాల అదనపు గదులు, ఇందిరమ్మ ఇండ్లు, సోలార్ సిస్టమ్, అండర్ విద్యుత్తు, అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, ప్లాంటేషన్ ఇలా చెప్పుకుంటూపోతే 19 రకాల కార్యక్రమాలను విజయవంతం చేశారని గ్రామస్తులు తెలిపారు. త్వరలో వంగూరు మండలంలో సమీకృత భవనాలు, 30 పడకల ఆస్పత్రి, రెండు లైన్ల రోడ్లు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్టు అధికారులు తెలిపారు.

# అలయ్ బలయ్ సంప్రదాయం కాదు.. తెలంగాణ ఆత్మ : బండారు దత్తాత్రేయ


**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**

నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అలయ్ బలయ్ కార్యక్రమం ఇవాళ (శుక్రవారం) ఉదయం ప్రారంభమైంది. హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. మాజీ ఉ పరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ కట్టర్, కిషన్ రెడ్డి, అర్జున్ రామ్ మేఘ్వాల్, జయంతి చౌదరి, బండి సంజయ్, భూపతిరాజు శ్రీనివాస వర్మ, తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్.వి.రమణ, బీజేపీ ఎంపీ లక్ష్మణ్, బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, సీపీఐ నేత నారాయణ, ప్రొఫెసర్ కోదండరామ్, మాజీ ఎంపీ వి.హనుమంతావు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, టాలీవుడు ప్రముఖ నటులు నాగార్జున, బ్రహ్మానందం తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజకీయ నాయకుల మధ్య ఐక్యత కోసం బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని చేపట్టిన సంగతి తెలిసిందే. ప్రతి ఏటా దసరా మరునాడు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. తెలంగాణ సంస్కృతి, ఆహారపు అలవాట్లను చాటిచెప్పేలా అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. అయితే ఈసారి మాత్రం ఆపరేషన్ సిందూర్ థీమ్‌తో ఈ కార్యక్రమం జరుగుతోంది.

# సాగర్ 26 గేట్లు ఎత్తి నీటి విడుదల

**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**

శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్‌కు వస్తున్న వరద నీటిని గేట్లను ఐదడుగుల మేరకు ఎత్తి దిగువకు విడుదల చేస్తున్నారు. శుక్రవారం సాయంత్రానికి నాగార్జున సాగర్‌కు 2,61,176 క్యూసెక్కుల నీరు వస్తుండగా సాగర్ జలాశయం నుంచి 2,56,244 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ డ్యామ్ 26 క్రస్ట్ గేట్లను ఐదడుగుల మేరకు ఎత్తి 2,02,956 క్యూసెక్కుల నీటిని దిగునకు విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం నుండి కుడి కాలువ ద్వారా 10,040 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 7937 క్యూసెక్కులు, ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ద్వారా 33,211 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800 క్యూసెక్కులు, వరద కాలువ ద్వారా 300 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం నాగార్జునసాగర్ జలాశయంలో 587.20 అడుగుల నీటిమట్టం ఉంది.



# యథేచ్ఛగా అక్రమ క్రషర్లు మైన్స్ దందా?

(మొదటి పేజీ తరువాయి)..

క్రషర్స్ యజమానులు అక్రమంగా ఉంచిన స్టాక్ గుట్టలను గుర్తించాల్సింటుంది. వీటిని జిల్లా కలెక్టర్ అనుమ తులతో డ్రోన్ల ద్వారా సర్వే నిర్వహించాల్సి ఉంటుంది. రాయల్టీ రికార్డు లు, అధికారులు జారీ చేసిన పర్మిట్లు, వె బ్రిడ్జి రికార్డులు, ఇ పర్మిట్ డేటా, బ్యాంక్ ట్రాన్సాక్షన్స్ అదనపు ఆడిటింగ్‌ను అధికారులు చేపట్టాలి. క్రషర్ స్టాక్ పాయింట్ల నుండి బయలుదేరిన ప్రతి వాహనాన్ని జిపిఎస్ ట్రాకర్, అంతేగాక క్రషర్ వద్ద కలిగి ఉన్న స్టాకు వే బ్రిడ్జ్ ఫుటేజ్ తప్పనిసరిగా ప్రతి క్రషర్ యజమాని డేటా ఆన్ లైన్ లో అసిస్టెంట్ డైరెక్టర్ కు లాగ్ చేయాల్సి ఉంటుంది. అంతేగాక తనిఖీలను అధికారులు ముమ్మరంగా చేపట్టినప్పుడు జియో ట్యాగింగ్ ద్వారా క్రషర్స్ ల యజమానుల రికార్డులను పోల్చి, ఇల్లీగల్ స్టాక్ లను గుర్తించి చట్టపర చర్యలు చేపట్టాల్సి ఉంటుంది.అంతేగాక మైన్స్ యజమానులు త్రవ్వి స్టాక్ పాయింట్లలో పోసి ఉంచిన ఖనిజ సంపదను ఇ పాస్ విధానం ద్వారా తరలిస్తున్నారా,తలించబడితే టోల్గేట్, చెక్ పోస్ట్ ల వద్ద ప్రత్యేక బృందాలతో తనిఖీలు చేపట్టి అక్రమ రవాణాలను గనుల శాఖ అధికారులు నిరోధించాల్సి ఉంటుంది. అసిస్టెంట్ డైరెక్టర్ మైన్స్, మినరల్స్ అధికారులు గుర్తించిన ఇల్లీగల్ స్టాక్ ను సీజ్ చేసి క్రషర్ యజమానుల నుండి పెనాల్టీనీ మైన్స్ మరియు రెగ్యులేషన్ చట్టం 1957 ననుసరించి క్రషర్స్ యజమానులనుండి వసూలు చేయడమే గాక వారి పై క్రిమినల్ కేసులను నమోదు చేయాల్సి ఉంటుంది. అంతేగాక జిఐఎస్, జిపిఎస్ ఆధారిత మానిటరింగ్ ను అధికారులు నిర్వహించడమే గాక అక్రమ మైనింగ్ యూనిట్ గుర్తింపు నెంబర్ ఇవ్వాల్సి ఉ ంటుంది. యాదాద్రి భువనగిరి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ మైన్స్, మినరల్స్ అధికారులు చట్టపరమైన చర్యలు చేపట్టకపోవడంతో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం పరిసర ప్రాంతాలలో కలిగి



ఉన్న గుట్టలు పిండిగా మారుతున్నాయని పర్యావరణవేత్తలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా గనుల శాఖ అధికారులు అలసత్వాన్ని వీడి, భారీ రాళ్లతో కూడిన గుట్టలు పిండి కాకుండా పర్యావరణ పరిరక్షణ కోసం ఖనిజ సంపదను కాపాడాలని సిఫాలోజిస్టులు జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కోరుతున్నారు. అంతేకాక అక్రమంగా ఖనిజ సంపద తరలిపోకుండా చర్యలు చేపట్టడమేగాక మానవాళి ఆరోగ్యం దెబ్బతినకుండా యాదాద్రి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ తో పాటు ఇన్స్పెక్టింగ్ అధికారులు కృషి చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# యాదాద్రి జిల్లాలో క్రషర్స్ దందా.. అధికారుల విధులపై ప్రశ్నార్థక చిహ్నం

జిల్లాలో రాళ్ల గుట్టలు పిండిలా మారిపోతున్నా అక్రమ తవ్వకాలు రోజురోజుకీ పెరుగుతున్నా మైన్స్ అండ్ మినరల్స్ శాఖ అధికారులు కేవలం పర్మిట్ పుస్తకాల్లోనే మైనింగ్ నియంత్రణ చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

## అసిస్టెంట్ డైరెక్టర్ విధులు

లైసెన్స్ తనిఖీ– ఖనిజాలను తవ్వి అమ్మేవారు చట్టబద్ధమైన లైసెన్స్, క్వారీ అనుమతి కలిగి ఉ న్నారో లేదో ధృవీకరించాలి.

## త్రవ్వకం–ఉత్పత్తి రికార్డులు

ప్రతి లీజ్ హోల్డర్ నెలవారీగా ఉత్పత్తి, విక్రయ వివరాలు సమర్పించాలి. వాటిని ఫీల్డ్ తనిఖీలతో సరిపోల్చాలి.
రాయల్టీ వసూళ్లు ఖనిజ రకం (ఇసుక, గ్రావెల్, గ్రానైట్ వంటివి) ఆధారంగా ప్రభుత్వానికి రావాల్సిన రాయల్టీని కచ్చితంగా వసూలు చేయాలి.
ఆడిట్ –ఉత్పత్తి–రవాణా డేటాను రెవెన్యూ, ట్రాన్స్పోర్ట్ శాఖలతో సమన్వయం చేసి ఆడిట్ చేయాలి. అండర్ రిపోర్టింగ్ జరిగిందా చూడాలి.

## అక్రమ తవ్వకాల నియంత్రణ -

అనుమతి లేని తవ్వకాలు, రవాణా గుర్తించి వాటిని నిలిపివేసి, జరిమానాలు, క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.

## టెక్నాలజీ వినియోగం -

డ్రోన్ సర్వేలు, జీపీఎస్ వాహన ట్రాకింగ్, ఆన్లైన్ ఇ–పాస్ సిస్టం ద్వారా తవ్వకాలను పర్యవేక్షించాలి.

## చట్టపర చర్యలు-

రాయల్టీ బకాయిలు వసూలు కాకపోతే రెవెన్యూ రికవరీ చట్టం కింద వసూళ్లు చేయాలి. అవసరమైతే లీజ్ రద్దు చేయాలి.
ఇంటర్ డిపార్ట్‌మెంటల్ కోఆర్డినేషన్ – రెవెన్యూ, పోలీసులు, పర్యావరణ శాఖలతో కలసి అక్రమ తవ్వకాలను అరికట్టాలి.

## ఈ విధానాలు పుస్తకాలలోనే ఉన్నాయా?

యాదాద్రి–భువనగిరి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ వీటిని కచ్చితంగా అమలు చేస్తున్నారా? లేకుండా అక్రమ తవ్వకాల మాఫియా–అధికారుల దోస్తానా వల్ల రాళ్ల గుట్టలు కనుమరుగైపోతున్నాయా?

## ప్రజల గళం

“రాజకీయ నేతల ఒత్తిళ్లకు లొంగిపోయి అధికారులు కళ్లుమూస్తున్నారు. రాష్ట్రానికి కోట్ల రాయల్టీ నష్టం జరుగుతోంది. ఇప్పటికైనా కలెక్టర్ నేరుగా డ్రోన్ సర్వేలు చేయించి అక్రమ మైనింగ్‌ను అరికట్టాలి” అని పర్యావరణ వేత్తలు డిమాండ్ చేస్తున్నారు.